# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు 8


## రామేశ్వరం కేఫ్‌లో కలిసి టిఫిన్ చేసిన కేటీఆర్, అఖిలేశ్ యాదవ్

- మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌కు చేరుకున్న ఇరువురు నేతలు
- కేటీఆర్, అఖిలేశ్‌లకు ఘన స్వాగతం పలికిన కేఫ్ యజమాని
- ఆహార పదార్థాలు అదుతేంగా ఉన్నాయంటూ యజమానికి ప్రశంస



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి అఖిలేశ్

-2 లో

### రెండో విడత పంచాయతీ ఎన్నికలు..

# సామగ్రి సిద్ధం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలిస్తున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది.



## నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

### కేంద్రానికి ఉత్తమ్ లేఖ

**హైదరాబాద్ పెన్ పవర్:** కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడు తున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు.

-2 లో

## హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు..

# 70 లక్షల విలువైన హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో గంజాయి, హాష్ ఆయిల్ సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. డ్రగ్స్ రవాణాలో కీలక నిందితుడితో సహా మరో ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. నిందితులనుంచి 5 కిలోల హాష్ ఆయిల్, 5 కిలోల గంజాయిని, బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ 70 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. HNEW టీం, టాస్క్ ఫోర్స్,

-2 లో



# రబీకి సరిపడ యూరియా సరఫరాకు ప్రభుత్వం చర్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రబీ సీజన్‌లో రాష్ట్రంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉండే అవకాశం ఉందని, ఆ సమయంలో రైతులకు సరిపడ ఎరువుల సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, డిమాండ్‌ను తట్టుకునేలా బఫర్ నిల్వలను అందుబాటులో ఉంచడానికి, కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఎరువులలో అక్టోబర్ నుండి డిసెంబర్ నెల వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున యూరియాను అందించాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 2.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, ఈ నిల్వలను డిసెంబర్ ఆఖరికి ఇంకా ఎక్కువ మొత్తం చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు. కేంద్ర ఎరువుల శాఖ ద్వారా డిసెంబర్ నెలకు రాష్ట్రానికి కేటాయించిన

-2 లో





## రామేశ్వరం కేఫ్‌లో కలిసి టిఫిన్ చేసిన కేటీఆర్, అఖిలేశ్ యాదవ్

- మొదటి పేజీ తరువాయి
యాదవ్ హైదరాబాద్ నగరంలో కలిసి టిఫిన్ చేశారు. నగరంలోని రామేశ్వరం కేఫ్‌కు మధ్యాహ్నం చేరుకున్న ఇరువురు నేతలకు కేఫ్ యజమాని శరత్ స్వాగతం పలికారు.అనంతరం ఇరువురు రామేశ్వరం కేఫ్‌లోని రుచులను ఆస్వాదిస్తూ రాజకీయ, సమకాలీన అంశాలపై చర్చించారు. కేఫ్‌లోని ఆహార పదార్థాలు అదుతేంగా ఉన్నాయని యజమాని శరత్‌ను అభినందించారు. టిఫిన్ అనంతరం ఇరువురు నేతలు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి వెళ్లారు.

## నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

- మొదటి పేజీ తరువాయి
గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవు తోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు.2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. క ృషా? ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

## రబీకి సరిపడ యూరియా సరఫరాకు ప్రభుత్వం చర్యలు

- మొదటి పేజీ తరువాయి
యూరియాలో 86 వేల మెట్రిక్ టన్నులు ఇప్పటికే కాకినాడ, కృష్ణపట్నం, విశాఖపట్నం, తుత్తుకుడి, గంగవరం, కారైకాల్, జైగఢ్ వంటి పోర్టులకు చేరిందని వెల్లడించారు. ఈ నిల్వలను త్వరితగతిన రాష్ట్రానికి తరలించడం అత్యవసరమని, యూరియా రవాణా ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కు ప్రత్యేకంగా లేఖల ద్వారా అభ్యర్థించారు.యూరియా రవాణాకు అవసరమైన ఖాళీ రైల్వే రేకులను తక్షణమే కేటాయించడం, పోర్టుల వద్ద క్లియరెన్స్ మరియు హ్యాండ్లింగ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, యూరియా రవాణాకు ఇతర సరుకుల కంటే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం, పోర్టు అధికారులు, షిప్పింగ్ లైన్లు, హ్యాండ్లింగ్ ఏజెన్సీలు, రైల్వే అధికారుల మధ్య సమన్వయం పెంచి రవాణాలో ఆలస్యాలను నివారించడం వంటి అంశాలను లేఖల ద్వారా కేంద్ర మంత్రులను కోరినట్లు పేర్కొన్నారు.ఈ రవాణా ప్రక్రియను పర్యవేక్షించేందుకు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులను కూడా పోర్టులకు పంపి, సంబంధిత అధికారులతో సంప్రదించాలని ఆదేశించినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంటున్నదని వెల్లడించారు.

# హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు.. 70 లక్షల విలువైన హాష్ ఆయిల్ పట్టివేత

- మొదటి పేజీ తరువాయి
లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో శనివారం (డిసెంబర్13) ఈ అంతర్ రాష్ట్ర ముఠాను పట్టుకున్నారు.
ఈ కేసులో బాలాజీ అనే నిందితుడిని విచారించగా ప్రధాని నిందితుడు వైకుంఠరావు బాగోతం బయటికి వచ్చింది. 2019 నుంచి వైకుంఠరావు డ్రగ్స్ రవాణా చేస్తున్నాడు. కారు డ్రైవర్ గా పనిచేస్తున్న వైకుంఠరావు.. ఒడిశానుంచి తక్కువ ధరకు డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ లో అమ్ముతున్నట్టు గుర్తించారు. గతంలో కూడా వైకుంఠరావుపై రెండు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈకేసులో వైకుంఠరావునుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వందమందిని అదుపులోకి తీసుకున్నట్లు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ తెలిపారు. వారిని రీహాబిలిటేషన్ సెంటర్ కు తరలించి డ్రగ్స్ బారినుంచి బయటికి తీసుకొస్తామన్నారు. వైకుంఠరావు దగ్గర డ్రగ్స కొనే వారంతా
ఎక్కువ ఐటీ ఉద్యోగులు, విద్యార్థులే ఉన్నట్లు తెలిపారు. డ్రగ్స్ కు సంబంధించి సమాచారం వస్తే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఏఐ సహకారంతో బీజేపీని ఓడిస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఉత్తర ప్రదేశ్ లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకొని బీజేపీ పార్టీని ఓడిస్తామని అన్నారు. తాము విభజన రాజకీయాలకు వ్యతిరేకమని, దానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా విజన్ ఇండియా ద్వారా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. సానుకూల, అభివ ృద్ధి, ప్రగతిశీల రాజకీయాలే చేస్తామని తెలిపారు.సమాజ్ వాది పార్టీ అధ్యర్యంలో శనివారం నాడు హైదరాబాద్ లో జరిగిన విజన్ ఇండియా సమ్మిట్ లో ఆ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ పాల్గొన్నారు. పరిపాలనలో సాంకేతికత వినియోగం, భవిష్యత్తులో సాంకేతికత రూపాంతరం వంటి అంశాలపై యువతలో అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఆ పార్టీ అన్ని ప్రధాన పట్టణాల్లో విజన్ ఇండియా సమ్మిట్ లను నిర్వహిస్తోంది. మొదటి సమ్మిట్ బెంగళూరులో నిర్వహించగా.. రెండో సమ్మిట్ హైదరాబాద్ లో నిర్వహించింది.
ఈ సందరరేగా అఖిలేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ... రైతులకు, మౌలిక సదుపాయాల కల్పనకు, పట్టణీకరణ, పట్టణాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, ఆరోగ్య, తదితర రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. వీటిపై సమ్మిట్ లో నిపుణులు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారని వివరించారు. ముఖ్యంగా ఏఐ టెక్నాలజీని నేరాలను కట్టడి చేయడానికి ఉపయోగించాలని చెప్పారు. మానవులకు సరైన ద ృక్పథాన్ని, సానుకూల ఆరోచనలు కలిగించేలా భవిష్యత్తులో ఏఐ టెక్నాలజీ అభివ ృద్ధి జరుగుతుందని అభిప్రాయపడ్డారు.
ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో దేశంలోనే అత్యధిక సైబర్ నేరాలు జరుగుతున్నాయని, రోజురోజుకు సైబర్ స్కామ్స్ పెరుగుతూ పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ ఫ్రాడ్ ద్వారా నేరస్తులు కేవడం సామాన్యుల డబ్బులే దోచుకోవడం లేదని, ఐఏఎస్ అధికారులు, జడ్జీల వంటి ఉన్నత స్థాయిల్లో ఉన్న వారిని కూడా మోసం చేస్తున్నారని వివరంచారు. ఏఐ సహకారంతో స ృష్టించిన ఫేక్ వీడియోలు కూడా సామాజిక మాధ్యమాల్లో చెలామణి చేస్తున్నారని అన్నారు. వీటన్నింటినీ ఏఐ టెక్నాలజీని వినియోగించుకొని అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సాంకేతికత వల్ల అందరికీ లాభం జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై విలేకరులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ... ఉత్తర ప్రదేశ్ లో దాదాపు 25 కోట్ల జనాభా ఉందని ప్రభుత్వం చెబుతోందని, ఎస్ఐఆర్ ద్వారా బీజేపీ ప్రభుత్వం సుమారు 3 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. సాంకేతికతను సరిగ్గా వినియోగించుకోకపోవడం వల్ల అనేక ఓట్లు పోతున్నాయని చెప్పారు. ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలవడానికే బీజేపీ ఎస్ఐఆర్ చేపడుతోందని ఆరోపించారు. ఇది ఎస్ఐఆర్ కాదని, ఇది జాతీయ పౌరుల నమోదు (ఎన్ఆర్సీ) ప్రక్రియ అని విమర్శించారు. ఎన్ఆర్సీని నేరుగా చేపట్టలేక ప్రభుత్వం ఎస్ఐఆర్ ను వాడుకుంటున్నదని, ఎన్ఆర్సీకి ఎన్ని పత్రాలు అడుగుతారో ఎస్ఐఆర్ కి అన్ని పత్రాలు అడుగుతున్నారని అన్నారు. బూత్ స్థాయి అధికారులకు కూడా శిక్షణ ఇవ్వలేదని, దీంతో క్షేత్ర స్థాయిలో అనేక సవాళ్లు, సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఓటు హక్కు కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత కానీ ఓట్లు తొలగించడం కాదని స్పష్టం చేశారు. కాగా, తాము ఇండియా కూటమిలోనే కొనసాగుతమని పునరుదాటించారు.

# సీబీఎస్ఈ ఎలెర్ట్...

**హైదరాబాద్ పెన్ పవర్:**సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 2026లో జరగనున్న 10వ తరగతి బోర్డు పరీక్షలకు సంబంధించి ఒక పెద్ద మార్పు చేసింది. ఈ విషయంలో అన్ని అనుబంధ పాఠశాలలకు సీబీఎస్ఈ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ప్రత్యేకంగా సైన్స్ సోషల్ పరీక్షలకు సంబంధించి మార్పు చేశారు. ఈ మార్పుల లక్ష్యం పరీక్ష ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడం. సమాధాన పత్రాల మూల్యాంకనంలో జరిగే తప్పులను నివారించడం అని పేర్కొంది. 10వ తరగతి సైన్స్ ప్రశ్న పత్రాన్ని ఇప్పుడు 3 స్పష్టమైన విభాగాలలో విభజిస్తారు. ఇందులో జీవశాస్త్రం, రసాయన శాస్త్రం , భౌతిక శాస్త్రాలకు వేర్వేరు విభాగాలు ఉంటాయి. అదేవిధంగా సోషల్ ప్రశ్నాపత్రం నాలుగు భాగాలుగా ఉంటుంది. ఇందులో చరిత్ర, భూగోళ శాస్త్రం, పాలిటీ, ఆర్థశాస్త్రాలను వేర్వేరు విభాగాలలో ఉంచుతారు. ఈ కొత్త విధానం 2026 బోర్డు పరీక్షల నుండి అమలులోకి వస్తుందని బోర్డు స్పష్టం చేసింది.సమాధానాలు ఎలా రాయాలనే దానిపై విద్యార్థులకు సీబీఎస్ఈ ముఖ్యమైన సూచనలు చేసింది. విద్యార్థులు తమ సమాధాన పత్రాన్ని సైన్స్ కోసం 3 భాగాలుగా, సోషల్ సబ్జెక్ట్ కోసం నాలుగు భాగాలుగా విభజించాలి. ప్రతి విభాగంలోని సమాధా నాలను ఆ విభాగం కోసం నిర?యించిన స్థలం లోనే రాయాలి. ఒక విద్యార్థి ఒక విభాగంలోని సమాధానాన్ని మరొక విభాగంలో రాసినా లేదా వేర్వేరు విభాగాల సమాధానాలను కలిపినా, అటువంటి సమాధానాలను మూల్యాంకనం చేయరని, వాటికి ఎటువంటి మార్కులు ఇవ్వరని తెలిపింది.పరీక్షా ఫలితాలు ప్రకటించిన తర్వాత కూడా ధ ృవీకరణ లేదా పునఃమూల్యాంకనం సమయంలో కూడా ఇటువంటి తప్పులను అంగీకరించేదిలేదని %జదీూజు% సర్క్యులర్‌లో పేర్కొంది. అంటే సమాధానం తప్పు విభాగంలో రాస్తే, దానిని తర్వాత సరిదిద్దడానికి ఎలాంటి అవకాశం ఉండదని బోర్డు స్పష్టం చేసింది. ఇది విద్యార్థులలో క్రమశిక్షణను పెంచుతుందని, తనిఖీ ప్రక్రియను, మూల్యాంకనాన్ని మరింత సులభతరం చేస్తుందని బోర్డు భావిస్తోంది. స్కూల్స్ ఈ కొత్త పరీక్షా విధానంతో విద్యార్థుల ను ముందుగానే పరిచయం చేయాలని బోర్డు సూచించింది. బోర్డు పరీక్ష సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, చదువుతున్నప్పుడే విద్యార్థులకు విభాగాల వారీగా సమాధానాలు రాసేలా చూడాలని పాఠశాలలను కోరారు. దీనితో పాటు, తాజా నమూనా ప్రశ్నా పత్రాలను తప్పనిసరిగా చూడాలని విద్యార్థులకు సూచించింది.నమూనా పత్రాలు టెన్త్ ఎగ్జామ్స్ ప్రశ్నా పత్రం ఫార్మాట్, విభాగాల సంఖ్య, ప్రశ్నల రకాలు, మార్కుల విభజనను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహాయపడతాయని తాజా ప్రకటనలో తెలిపింది.
నమూనా పత్రంతో పాటు జారీ చేసిన మార్కింగ్ స్కీమ్‌ను చూడటం ద్వారా, సమాధానాలను ఎలా రాయడం ద్వారా పూర్తి మార్కులు పొందవచ్చో కూడా విద్యార్థులు తెలుసుకోవచ్చు. సరైన సమాచారం కోసంCBSE అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే సంప్రదించాలని విద్యార్థులకు బోర్డు సూచించింది

# రేవంత్ హయాంలో ఇంటర్ విద్యకు మహర్ధశ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హయాంలోనే ఇంటర్విద్యకు మహర్దశ వచ్చిందని ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్, ప్రభుత్వ జూనియర్లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్పి.మధుసూదన్రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్మీడియట్విద్య విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రెండేండ్ల ప్రజా పరిపాలన పూర్తైన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పరిపాలనలో ఇంటర్విద్యా పడకేసిందని ఎద్దేవ చేశారు. ఎప్పుడైతే రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన ప్రారంభమైందో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్సీద్వారా 13వందల మంది అధ్యాపకులను 17 ఏండ్ల తరువాత జూనియర్కళాశాలలో నూతనంగా నియమించారని తెలిపారు. ఉచిత విద్య పేరుతోటి అటు ఫీజులు వసూలు చేయలేక పది సంవత్సరాలు సతమతమైన జూనియర్కళా శాలలకు కాలేజీ రెగ్యూలర్ ఫండ్మేనేజ్మెంట్కింద విద్యార్థులకు 8వేల నుండి 20వేల వరకు నెలకు ఇచ్చేటటువంటి ఏర్పాటును సీఎం చేశారని కొనియాడారు. బ్రిటిష్కాలం



నుండి అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ జూనియర్కళాశాలలను గుర్తించి 430 నుండి 326ను ఎన్నుకొని కళాశాల మౌళిక వసతులు, మరమ్మత్తులు నిమిత్తం 56.16 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. మారుతున్న కాలానికి ధీటుగా సాంకేతక పరిజ్ఞానాన్ని ఉపయోగుంచుకోవడానికి వీలుగా ప్రతీ కళాశాలలో "డిజిటల్ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొద్యూర్మెంట్" నిమిత్తం 34 కోట్లు కేటాయిం చారు. ముఖ్యమంత్రి ఇంటర్మీడియట్విద్యపై కనబరుస్తున్న చొరవను ప్రశంసిస్తూ రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూని యర్కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థు లందరికీ ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజ నం, ఉచిత బస్సు సౌకర్యం కల్పంచడంతో బాటు విద్యాభివ ృద్ధికి ఎంతో తోడ్పాటు అవుతుందని పేర్కొన్నారు. విద్యమాత్రమే సమాజాభివ ృద్ధికి దోహదం చేస్తుందని సీఎం చిత్తశుద్ది ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఇంటర్విద్యకు పూర్వవైభవం సంతరించుకుంటుందని తెలంగాణ ఇంటర్విద్యా జేఏసీ ఆశాభావం వ్యక్తం చేసింది.

# మొక్కజొన్న డబ్బుల ఎగవేతకు యత్నం

**ఆదుకోవాలని ప్రభుత్వానికి బాధితుడి వినతి**

**హైదరాబాద్ పెన్ పవర్:** తన వద్ద మొక్కజొన్నను తీసుకుని వాటికి పూర్తి స్థాయి చెల్లింపులు చేయకపోగా. అడిగితే మాట్లాడుకుందామని పిలిచి బెదిరింపులకు పాల్పడుతున్నారని కరా?టక రాష్ట్రానికి చెందిన బాధితుడు రామక ృష? ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్లో ఆయన మాట్లాడుతూ తాను కరా?టక రాష్ట్రంలోని పేరేసంద్రంలో రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు చేసే వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆరాంఘర్ ప్రాంతానికి చెందిన ముగ్గురు సోదరులు తనను కలిసి పాప్కార్న్ కంపెనీ ఉందని నమ్మబలికి తన నుంచి పెద్దమొత్తంలో మొక్కజొన్నను కొనుగోలు చేశా రని తెలిపారు. కొంత డబ్బు చెల్లించి మిగతా రూ.189 కోట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ఇక్కడ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని.. రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

# బాధిత విద్యార్థులను పరామర్శించిన మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్ పెన్ పవర్:**కింగ్ కోఠి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ కుమార్ ను అడిగి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు.

మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకుల స్కూల్ ఫుడ్ పాయిజన్ ఘటనలో హాస్టల్ డిప్యూటీ వార్డెన్ , ప్రిన్సిపాల్ , ఇంచార్జ్ సస్పెండ్ చేశామని అన్నారు.

ఫుడ్ మెటీరియల్ సప్లై చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి ఘటన జరగడం బాధాకరం. పిల్లల ఆరోగ్య పరిస్థితి మెరుగవుతుంది. ఒకటి రెండు రోజుల్లో డిశ్చార్జ్



అవుతారు. దీనిపై కొంత మంది రాజకీయం చేయడం సరికాదు. ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# బార్ కౌన్సిల్ జమాఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర బార్ కౌన్సిల్ గత 20 ఏళ్లుగా ఆదాయ. వ్యయాలపై శ్వేతా పత్రం విడుదల చేయాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. మలక్ పేట లో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ న్యాయవాదుల ఏనరోల్ మెంట్. సంక్షేమ నిధి బహిర్గతం చేయమన్నందుకు బార్ కౌన్సిల్ నోటీసులు జారీ చేయడం దారుణమని విమర్శించారు.. నోటిసులకు భయపడేది లేదని చెప్పారు. బేషరతుగా నోటీసులు వెనుకకు తీసుకోవాలని. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు గత ఎనిమిదేళ్ళ గా బార్ కౌన్సిల్ చైర్మన్ కొనసాగడం అప్రజాస్వామికమని అన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు జరుపమనడం నేరమా అని ప్రశ్నించారు .నిధుల అక్రమాలు జరగక పోతేజనరల్ బాడీ సమావేశం నిర్వహించి 2014 నుంచి ఆదాయ వ్యయాలను బహిరంగ పర్చాలని డిమాండ్ చేశారు . వెబ్సైట్ పెట్టమని తప్పుడుగా ప్రకటిస్తున్నారని తెలిపారు.

# హైదరాబాద్లో నగ్జియాన్ ఎనర్జీ యూనిట్

**హైదరాబాద్ పెన్ పవర్:**సోడియం–అయాన్ బ్యాటరీ కంపెనీ నగ్జియాన్ ఎనర్జీ, తన ఉత్పత్తి సదుపాయాలను విస్తరించడానికి రూ.200 కోట్లు పెట్టు బడి పెట్టనుంది. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ, కోయంబత్తూరులోని తన యూనిట్లో మొబిలిటీ, ఎనర్జీ స్టోరేజ్ అప్లి కేషన్ల కోసం అధిక సామర్థ్యం గల సోడియం అయాన్ బ్యాటరీ ప్యాక్లను అభివ ృద్ధి చేస్తోంది. ఇప్పుడు హైదరాబాద్లో కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తోంది. ఇది 2026 చివరికి సిద్ధం అవుతుందని అంచనా. తమ వినియో గదార్ల నుంచి పెరుగుతున్న డిమాండ్ను ద ృష్టిలో పెట్టుకుని, కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ సీఈఓ అభిషేక్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ప్లాంట్, సెల్ తయారీ సదుపాయం ఇందులో ఉంటాయన్నారు. మనదేశంలో తొలి సారిగా సోడియం అయాన్ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ను తమ సంస్థ కోయం బత్తూరు యూనిట్లో తయారు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో బ్యాటరీ, ఇన్వర్టర్, సోలార్ మాగ్జిమమ్ పవర్ పాయింట్ ట్రాకింగ్ (ఎంపీ పీటీ) ఉంటాయి. అన్ని రంగాల్లో విద్యుత్తు నిల్వ అవసరాలకు అనుగుణంగా ఉంటాయన్నారు. డీజిల్ జనరేటర్లకు ప్రత్యామ్నా యంగా సోడియం అయాన్ ఎనర్జీ స్టోరేజ్ ప్లాటామ్ పనిచేస్తుందన్నారు. బిల్ట్–ఇన్–బ్యాటరీలతో 3.5 కేవీ, 5 కేవీ, 10 కేవీ సామర్థ్యంతో వీటిని ఆవిష్కరించారు.

# కొడంగల్ సర్పంచులను అభినందించిన కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం స్వంత నియోజకవర్గం కొడంగల్ లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చి గెలిసిన సర్పంచ్ లను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. గెలిచిన సర్పంచులు ఈరోజు నంది నగర్ లోని కేటీఆర్ నివాసంలో ఆయన్ని కలిశారు ఈ సందర్భంగా కొత్తగా గెలుపొందిన సర్పంచ్ లను కేటీఆర్ అభినందించారు. భవిష్యత్తు లోనూ ఇదే తరహా ఫలితాలు వస్తాయి అంటూ ఆశాభావం వ్యక్తం చేసారు.

# అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు బోయిన్ పల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందరరేగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్,జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ. బోయినపల్లి ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో నేడు ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910 ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామక ృష?, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు



**రాజన్న సిరిసిల్ల : పెన్ పవర్:** ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలనిప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు ఈ సందరరేగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు సంబంధించి దిశానిర్దేశం చేశారుఎస్పీ మాట్లాడుతూ%ౌ%ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు రెండవ విడత ఎన్నికల నిర్వహణకు రూట్ మొబైల్స్ : 26 జోనల్ టీమ్స్ : 07 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ : 03,స్ట్రయికింగ్ ఫోర్స్:02 ఏర్పాటు చేసి మొత్తం 700 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది పోలింగ్ సమయంలో, కౌంటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని సూచించారు.రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద లేదా రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికల నియమావళిని ప్రజలు పాటిస్తూ,పోలీసులకు సహకరించి స్వేఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు జిల్లాలో 9 కేసులు నమోదు,రూ. 23,28,500/- నగదు సీజ్,అక్రమ మద్యంపై ప్రత్యేక ద ృష్టి సారించి నిర్వహించిన దాడుల్లో 93 కేసుల్లో 1387 లీటర్ల మద్యం సీజ్, 224 కేసుల్లో 782 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఎస్పీ గారి వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య,సిఐలు, ఎస్ఐ లు సిబ్బంది ఉన్నారు

# రాహుల్ గాంధీకి రేవంత్ ఘన స్వాగతం



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ వచ్చిన లోక్సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన వారిలో ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# ఆ పాలిటెక్నిక్ కాలేజీకి టీటీడీకి సంబంధం లేదు



**హైదరాబాద్ పెన్ పవర్::**సోషల్ మీడియాలో తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో అన్యమత బోధనలు చేస్తున్నట్లు వార్త ప్రచురితమైన విషయం టీటీడీ ద ృష్టికి వచ్చింది. అయితే సదరు వార్తలో శ్రీవారి కాలేజీల్లో అన్యమత ప్రచారం చేయకుండా చర్యలు తీసుకోవాలని టీటీడీకి ముడిపెట్టి ప్రచురించడం భావ్యం కాదని ప్రకటించింది. సదరు వార్తలో పేర్కొన్న శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీకి టీటీడీకి సంబంధంలేదని స్పష్టం చేసింది.

## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందరరేగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు.ఈ సందరరేగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.ఎస్ ఈ సీ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు.ఆయా గ్రామాలకు కేటాయించినవాహనాల్లో అధికారులు,సిబ్బంది సామగ్రితో తరలి వెళ్లారు కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాసాచారి డీపీఓ షరీఫుద్దీన్ ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు

# ఇల్లంతకుంట పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇల్లంతకుంట మండల కేంద్రం లోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది,వ్యాక్సిన్లు మందుల స్టోర్ రూంలో పరిశీలించారు ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం పూజా కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**హైదరాబాద్ పెన్ పవర్:**పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని భవనాసి కళ్యాణ మండపం నందు నిర్వహించిన భవనాసి వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం జరిగింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో గుర జాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నా రు. ఎమ్మెల్యే తో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ సిబ్బందికి సెల్ ఫోన్లు పంపిణీ చేసినగురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**హైదరాబాద్ పెన్ పవర్:**పల్నాడు జిల్లా ఐసీడియస్ ప్రాజెక్ట్ అధికారి వారి ఆదేశాల మేరకు పిడుగురాళ్లలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలకు సెలోఫోన్లను పంపిణీ చేయడం జరిగింది. పిడుగురాళ్ల, గురజాల ఐసీడియస్ ప్రాజెక్టు అధికారీణుల రాజేశ్వరి, అపరంజి జ్యోత్న్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం అందజేసిన లేటెస్ట్ టెక్నాలజీ కలిగినటువంటి నూతన మొబైల్స్ ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేతుల మీదుగా సూపర్వైజర్లకు మరియు అంగన్వాడి కార్యకర్తలకు అందచేశారు.

# లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేయాలని వేడుకుంటున్న రాసూరు లక్ష్మి, బుచ్చయ్య

**హైదరాబాద్ పెన్ పవర్:** గొట్లమిట్ట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రజల నుంచి విశేష స్పందన:

గొట్లమిట్ట గ్రామపంచాయతీలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రాసూరి లక్ష్మి, బుచ్చయ్య గ్రామ ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. గ్రామ అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని గ్రామస్తులతో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నారు. ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి రాసూరి లక్ష్మి, బుచ్చయ్య మాట్లాడుతూ. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో పలు అభివ ృద్ధి పనుల చేస్తానని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇండ్ల నిర్మాణాలు, గ్రామ పరిసర శుభ్రత, తాగునీటి సమస్య, విధి దీపాల ఏర్పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించడం నా మొదటి కర్తవ్యంగా భావిస్తున్నాను. గ్రామ అభివ ృద్ధి కోసం నా ఆత్మసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. అని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో పలువురు పెద్దలు, మహిళలు, యువత



ప్రచారంలో పాల్గొని మద్దతు వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు, అభివ ృద్ధి పట్ల తనకున్న నిజమైన కట్టుబాటు, సేవాభావం వల్ల..రాసూరు లక్ష్మి, బుచ్చయ్య కు, గెలుపు అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు. సర్పంచి అభ్యర్థి రాసూరు లక్ష్మి, బుచ్చయ్య ప్రచార బ ృందం తెలిపిన వివరాల ప్రకారం, గొట్లమిట్ట గ్రామంలో పలు వాడల్లో ప్రజల తో ప్రచారం చేస్తున్నారు. గ్రామాభివ ృద్ధి కోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందు పెడతా అని, సర్పంచ్ అభ్యర్థి అన్నారు. గ్రామాభివ ృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం కావాలని కోరారు. గ్రామంలోని మహిళా సంఘాలు, యువజన సంఘాల నుంచి కూడా సర్పంచ్ అభ్యర్థికి సహకారం లభిస్తున్నట్లు ప్రచార బ ృందం తెలిపింది. గ్రామంలో సంక్షేమం, అభివ ృద్ధి, పారదర్శక పాలనపై కేంద్రీకరించిన ప్రచారంతో ముందుకు పోతున్న రాసూరి లక్ష్మీ, బుచ్చయ్య భారీ మెజారిటీతో గెలుపు సాధించగలరని ఆయన అనుచరులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచ్ అభ్యర్థి లేడీ పర్స్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించగలరని గొట్లమిట్ట గ్రామస్తులను వేడుకుంటున్నారు.

# రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో సత్తా చాటుతాం

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలలో ఇప్పటికే క్రియాశీలక రాజకీయాలలో రాణిస్తున్న ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్(ఐ యు ఎం ఎల్ ) రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా సత్తా చాటుతామని లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది మహమ్మద్ షకీల్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లీగ్ ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఇప్పటికే సేవారంగంలో,క్రియాశీలక రాజకీయాలలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నేతలు రాణిస్తున్నారని మున్ముందు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక, జి హెచ్ ఎం సి ఎన్నికల్లో కూడా ఐ యు ఎం ఎల్ పోటీ చేస్తుందని అన్నారు. తెలంగాణలో న్యాయం, సాధికారతతో కూడిన కొత్త శకానికి నాంది పలుకుతూ నేటి నుండి రాష్ట్ర రాజకీయాల్లో అధికారికంగా అడుగుపెడుతునట్లు ఆయన తెలిపారు. మైనార్టీలు, దళితులు, బీసీలు అణగారిన వర్గాల సమగ్ర సాధికారత కోసం, సామాజిక న్యాయం సాధించడమే

లక్ష్యంగా లీగ్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో షాహీద బేగం,అసిరేయా అహ్మద్ అల్ కసేరి,షేక్ చాంద్ పాషా,సయ్యద్ ఫయాజ్ హాష్మీ,మహమ్మద్ ఫజల్,షేక్ బాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న దీపాలంకరణ పోటీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ నెల 23న, సింగరేణి ఆవిరావే దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గ ృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న సాయంత్రం 4:00 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 16 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 15 న మధ్యాహ్నం 3 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, 17 న మధ్యాహ్నం 3:00 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు, 20 న ఉత్తమ పర్యావరణహిత గ ృహాలంకరణ (కంపెనీ క్వార్టర్లు) పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించుకోవాలని కోరారు. ఉత్తమ పర్యావరణహిత గ ృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటలలోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం అభివృద్ధి ఫలాలు



**పెద్దపల్లి: పెన్ పవర్:**కాసులపల్లి గ్రామాన్ని అభివ ృద్ధి చేయడానికి తనవంతు క ృషి చేస్తానని, సర్పం చ్‌గా అవకా శం ఇచ్చి గెలిపించాలని కాంగ్రె స్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి శివాల శ్రీనివాస్ ఓటర్ల ను అభ్యర్థించారు. శనివారం గ్రామంలోని పలు వీధుల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం చేశారు. ప్రజల శ్రేయస్సును కాంక్షించే తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంక్షేమ పథకాలు, స్థానిక అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరు స్తున్నాయని శ్రీనివాస్ వివరిం చారు. బీఆర్ఎస్ పాలనలో సంక్షేమ పథకాలు కొందరికి మాత్రమే అందేవని, వాటి అమలులో అనేక లోపాలు ఉండేవని ఆయన ఆరోపించారు. కానీ,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చి రెండేళ్ళు గడుస్తున్నా, ప్రజలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలను పారద ర్శకంగా అందిస్తుందని, అందు కే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన గురించి మర్చిపోయి, తమకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు ఆలోచించి, ప్రజాసంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ బలపరిచిన తనను సర్పంచ్‌గా గెలిపిస్తే, అన్ని విధాల కాసులపల్లి గ్రామాన్ని అభివ ృద్ధి చేయడం తో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్క అర్హుడికి అందేలా క ృషి చేస్తానన్నారు. గ్రామంలోని చదువుకున్న యువతి, యువకులకు స్థానిక పరిశ్రమలలో అర్హతలను బట్టి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసారి తనను సర్పంచ్‌గా గెలిపించి అవకాశం ఇస్తే,ఐదేళ్లలో అన్ని రంగాలలో కాసులపల్లి గ్రామాన్ని ఆదర్శంగా అభివ ృద్ధి చేస్తామని ప్రజలకు శివాల శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో కాసులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు, మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాల శ్రీనివాస్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు

# రెండవ విధిత ఎన్నికలకు ఏర్పాట్లు



**జయశంకర్ భూపాలపల్లి. డిసెంబర్ 13 పెన్ పవర్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని శనివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తనిఖీ చేశారు. జిల్లాలోని చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమేల మండలాల్లో ఎన్నికల సామాగ్రిని పోలింగ్ అధికారులకు పంపిణి చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఓటరు జాబితాలు, సీల్స్, పోలింగ్ సామగ్రి తదితర మెటీరియల్‌ను క్రమబద్ధంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మెటీరియల్ తో కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఆదివారం జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన మెటీరియల్‌ను పూర్తిగా పరిశీలించుకొని, ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల ద ృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి డా కుమారస్వామి, ఎంపిడిఓ తరుణి ప్రసాద్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలలో మెరుగైన ఫలితాలు సాధించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**మొదటి విడత కంటే రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ..
నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి. అన్నారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో
ఏడు నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు మరియు వార్డు సభ్యులందరినీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు కూడా వారి గెలుపుకై నిరంతరం పనిచేసి వారి మెజార్టీతో గెలిపించాలని ఈ సందరరే గా పిలుపునివ్వడం జరుగుతుంది.. .కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విస్త ృతంగా ప్రచారం చేస్తూ ఇంటింటికి వెళ్లి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని మరియు సంక్షేమ కార్యక్రమాలను విస్త ృతంగా ప్రచారం చేయాలని ఈ సందరరేగా పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది .

## కృష్ణ వేణి పాఠశాల విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన.



**హైదరాబాద్ పెన్ పవర్:**గోదావరిఖనిలోని క ృష్ణవేణి పాఠశాల విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. శుక్రవారం రోజున ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో పాఠశాల ఆవరణలో విద్యార్థులకు కూరగాయల మార్కెట్ పై అవగాహన కల్పించుటకై అంగరంగ వైభవ రంగులతో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించడం జరిగినది . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వారి వారి ముచ్చటైన వేషాధారణలో సరసమైన ధరలకు కూరగాయలూ అమ్మడం జరిగినది. చివరిసారిగా క ృష?వేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చిన్నారులతో నిర్వహించడం మా క ృష?వేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసినటువంటి క ృష?వేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బ ృందం ను అభినందించారు.

## ఎన్నికల ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**హైదరాబాద్ పెన్ పవర్::**రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తెలిపారు. శనివారం రోజున కొడిమ్యాల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల సామగ్రిని పంపిణిని పరిశీలించారు.
ఈ సందరరేగా అదనపు కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను తరలించడానికి పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సులను ప్రారంభించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి క్షుణ?ంగా పరిశీలించాలని తెలిపారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించారు.
ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ కన్నం హరిణి, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మహిళలు బాసటగా నిలవాలి....

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రీయ సేవా సమితిమహిళా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎల్లమండ్యం లోని చిన్మయి గీత ఆశ్రమము నందు శ్రీనివాసా కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో ,అంగరంగ వైభవంగా, గోవింద నామ స్మరణం తో వేద పండితుల మంత్రాలతో 300 మంది మహిళలతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన రేణిగుంట కెనరా బ్యాంక్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ మహిళలను కుటుంబాలలోని మహిళలను బాగా చదివించి బావి తరానికి వెలుగులు ఇవ్వాలని తెలిపారు.రాస్ సంస్థ చిన్నపిల్లలు మొదలు వృద్ధులు వరకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. బాలికలకు, సుకన్న సమృద్ధి యోజన ,జీవనజ్యోతి, సురక్ష యోజన, విద్యా రుణాలు గురించి తెలిపారు. తీసుకున్న రుణాల ద్వారా చిన్నచిన్న యూనిట్లు పెట్టి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని బ్యాంకుకు చెల్లించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్నందున వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు.

అనంతరం రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి. నాగరాజు మాట్లాడుతూ ఆర్థిక కార్యక్రమాలు నిర్వహణ కాకుండా ఆధ్యాత్మికం వైపు సంఘాల సభ్యులను నడిపిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల క్రమశిక్షణ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు నేటితర మహిళలు భయం వీడి చైతన్యం కలిగి ఉండాలని తెలిపారు. ఆడపిల్లలను చదివించడం ద్వారా కుటుంబానికి భవిష్యత్తు మంచి ఆస్తిని ఇచ్చిన వాళ్లమవుతామని చెప్పారు. నిరుపేదలకు బియ్యం, దుప్పట్లు, చేతి కర్రలు, చీరలు, పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి పవిత్రానంద, రాస్ సిబ్బంది నాగేశ్వర్ రావు, ఫీల్డ్ అధికారి తేజ, ఎన్ఆర్ఎన్ రాణి, తోపాటు క్లస్టర్ లీడర్లు వనజ, జయలక్ష్మి, ఆర్ జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

శనివారం రోజున జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ రెండవ విడత పోలింగ్ జరిగే సారంగాపూర్ మండలంలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించకూడదని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు.

సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జోనల్ ఆఫీసర్ మదన్ మోహన్, ఎమ్మార్వోలు, ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.



**వనపర్తి: పెన్ పవర్:**వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగ ృహంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కామెంట్స్.గ్రామ పంచాయతీ ఎన్నికల ఎన్నికల నిర్వహణకు రెండు సంవత్సరాల సమయం తీసుకుంది..హామీ లు అమలు చేస్తే ఎప్పుడో ఎన్నికలు పెట్టేవారు..ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడంలో కాంగ్రెస్ ముందు వుంటుంది.హామీలు అమలు చేయడం సాధ్యం కాదన్న విషయం వాళ్లకు తెలుసు.కానీ ఎన్నికల్లో లబ్ధి కోసం సీఎం, డిప్యూటీ %ఎఎ% సీఎం పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు..ఇవాళ హామీల అమలు సమయం వచ్చేసరికి ఎవరూ మాట్లాడట్లేదు.700 మంది రైతులు.ఆత్మహత్యలుచేసుకున్నారు..అరవై మంది గురుకులాల్లో చదివే విద్యార్థులు మ ృతి చెందారు.చేనేత కార్మికులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ.ఉద్యోగులకు కేంద్ర ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం కేసీఆర్ ఇచ్చారు..రెండేళ్ల నుండి రిటైర్మెంట్ బెనిఫిట్ లు ప్రభుత్వం అందజేయట్లేదు..ప్రభుత్వానికి లేఖ రాసి ఆత్మహత్య చేసుకుంటున్నారు..రాష్ట్ర రైతాంగం రోడ్డెక్కింది.బోనస్, కరెంట్, నీళ్ళు,వడ్ల కొనుగోలు, రైతు బంధు, యూరియా కోసం రైతులను ఇబ్బంది పెట్టింది.

యాసంగి స్టార్ట్ అయింది. రైతు బంధు ఇస్తారో ఇవ్వరో చెప్పడం లేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒకటే సీజన్ లో రైతు బంధు వేసింది.సీఎం పర్యటనలు చేసి గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రచారం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినపుడు అధికార పార్టీ అభ్యర్థులు గెలవడం సహజంగా జరుగుతుంది.ప్రజల మన్ననలు పొందితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుంది.ఎంత అధికార దుర్వినియోగం చేసిన బీ ఆర్ ఎస్ వైపు ప్రజలు మొగ్గు చూపారు.సోలీపూర్ తీర్పు ఇందుకు ఉదాహరణగా ఉంటుంది. కొంతమంది అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పు చేశారు.ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు చాలా చోట్ల ఏకగ్రీవం అయ్యారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ప్రతి నియోజకవర్గంలో సర్పంచ్ స్థానాలు ఐదు నుండి పది శాతానికి మించి ప్రతిపక్షానికి రాలేదు.మీ పరిపాలన మీద నమ్మకం ఉంటే కాంగ్రెస్ తక్షణం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలి.తెలంగాణ రాష్ట్రం విధ్వంసం అయిపోయిందని సీఎం,మంత్రులు మాట్లాడుతున్నారు.60 వేల కోట్ల అప్పుతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన మొదలైంది.కేసీఆర్ దిగిపోయేనాటికి మూడు లక్షల ఇరవై ఐదు వేల కోట్లు అని పార్లమెంటు లో కేంద్రం ప్రకటించింది.రాష్ట్రం సాధించిన ప్రగతి పై కేంద్రం నివేదిక ఇస్తుంది.తెలంగాణ కు కేంద్రం ఇచ్చిన అవార్డ్ లే కేసీఆర్ పాలనకు నిదర్శనం..తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమ్మిట్ లో చాలా మంది తెలంగాణ అభివ ృద్ధిని కొనియాడారు.కాంగ్రెస్ తెలంగాణ ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది.మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు..ఇదే విధంగా రెండు మూడు విడతల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నాను.పార్టీ కోసం కష్ట పడుతున్న నాయకులు, కార్యకర్తలకు హ ృదయపూర్వక ధన్యవాదాలు.. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,జిల్లా రైతు సమితి మాజీఅధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎం.పి.పి.క ృషా? నాయక్,చంద్రశేఖర్ నాయక్,వేణుగోపాల్,మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,సయ్యద్.జమీల్,నందిమల్ల.సుబ్బు, మంద.రాము,సూర్య వంశం. మునికుమార్, నీలస్వామి,పెద్ద ముక్కల.రవి,జె.శ్రీనివాసులు ,అలీమ్,నవాజ్,విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

**జగిత్యాల, పెన్ పవర్:**జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి ని పటిష్ట పోలీస్ బందోబస్తే మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రెండవ విడతకి సంబంధించి 1276 పోలింగ్ కేంద్రాలలో 134 సర్పంచ్ ,946 వార్డ్ లకు పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (853 ) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు అని అన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (57) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ , స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ మరియు ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.




ఓటరు స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేఛగే వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్,పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెలీఫేలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు.

ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, సభలు, బైక్ ర్యాలీలు, డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు.ఎంసీసీ అమల్లో ఉన్నందున ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని నియమాలను అతిక్రమించే ఏ చర్యనైనా సహించేది లేదని. ఉల్లంఘనలు జరిగితే వెంటనే చట్టపరమైన కేసులు నమోదు అన్నారు.

# వయోవృద్ధులకు టాస్కా ఆసరా

## అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో 9వ టాస్క ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



**జగిత్యాల డిసెంబర్ 13: పెన్ పవర్:**వయో వ ృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని,వయోవ ృద్ధుల సంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో 9 వ టాస్క ఆవిరావే దినోత్సవం సందరరేగా వయోధికుల హక్కుల పరిరక్షణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా 12 మంది నిరుపేదలకు నూతన వస్త్రాలు,దుప్పట్లు,టవల్స్ హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 36 మంది సీనియర్ సిటీజేన్ల ను మెమోంటోలు,శాలువాలతో సన్మానించారు. టాస్క ఆవిరావే వారోత్సవాల సందరరేగా నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి,మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్ లు వ ృద్ధుల నిరాదరణ కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.వయోవ ృద్ధులైన తల్లిదండ్రులని నిరాదరిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమాన ఆర్డీవో విధిస్తారని,మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందని వయోవ ృద్ధుల చట్టంలోని అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.హన్మంత్ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి జీ.ఆర్.దేశాయ్,జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.ఆశోక్ రావు సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,,కే. సత్యనారాయణ,ఎమ్.డి.యాకూబ్,నాయిని సంజీవ రావు,,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి,మెట్పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి, కథలాపూర్ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,మహిళా జేఏసీ నాయకురాల్లు జలజ,కరుణ, లక్ష్మి,పద్మ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెస్సీ బెంగాల్ టూర్ లో ఉద్రిక్తత
# 20 నిమిషాల్లో పూర్తయిన టూర్

**కోల్ కత్తా, డిసెంబర్ 13, పెన్ పవర్:**
ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా ఆటగాడు లియోనెల్ మెస్సీ ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నా రు. శనివారం ఉదయం లియోనెల్ మెస్సీ కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియానికి చేరుకోగా, కొద్దిసేపటికే అక్కడ సంబరాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. వేల రూపాయలు పెట్టి టికెట్లు కొన్నా కూడా మెస్సీని చూడలేకపోతున్నామని ఫ్యాన్స్ ఫిర్యాదు చేశారు. చాలా మంది స్టేడియం లోకి వాటర్ బాటిల్స్ విసిరేశారు. కొందరు కుర్చీలను ఎత్తి పడేసి రచ్చ రచ్చ చేశారు. అర్జెంటీ నాకు చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ 14 సంవత్సరాల తర్వాత భారత్ పర్యటనకు వచ్చాడు. మెస్సీతో పాటు ఉరుగ్వేకు చెందిన లూయిస్ సువారెజ్, అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ రోడ్రిగో డి పాల్ కూడా భారత్ వచ్చారు. ఈ ముగ్గురు రాత్రి 2:30 గంటలకు కోల్‌కతా విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఉదయం 11 గంటలకు 70 అడుగుల ఎత్తులో ఉన్న మెస్సీ విగ్రహాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ కూడా పాల్గొన్నారు. ఉదయం సాల్ట్ లేక్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ కోల్‌కతా పర్యటన అస్తవ్యస్తంగా మారింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీని చూడలేకపోయిన అభిమానులు భద్రతా నిబంధనలను ఉల్లంఘించి మైదానంలోకి ప్రవేశించారు. ఈ గందరగోళం కారణంగా మెస్సీ కేవలం 22 నిమిషాల్లోనే సాల్ట్ లేక్ స్టేడియం నుండి బయటకు వెళ్లవలసి వచ్చింది. 'సిటీ ఆఫ్ జాయ్'లో ఫుట్‌బాల్ అభిమానులకు గుర్తుండిపోయే చెడు కలగా మారింది. సాల్ట్ లేక్ స్టేడియం లోపల గందరగోళం కారణంగా మెస్సీ ఉనికి కంటే ఎక్కువ గందరగోళం నెలకొంది. దాంతో మెస్సీ మైదానంలోకి రాగానే పరిస్థితి అదుపు తప్పింది. గందరగోళం కారణంగా కార్యక్రమాన్ని మధ్యలోనే నిలిపివేశారు. ఈ పరిస్థితుల్లో స్టేడియంలో ఈ కార్యక్రమానికి హాజరైన బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా లియోనెల్ మెస్సీని కలిసి ఫొటో దిగారు. పరిస్థితి ఎంతగా దిగజారిందంటే 'గోట్ టూర్' నిర్వాహకులు శతద్రు దత్తా, భద్రతా సిబ్బంది మెస్సీని స్టేడియం నుండి సురక్షితంగా బయటకు తీసుకురావాల్సి వచ్చింది. జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతతో ఇండియాలో పర్యటిస్తున్న మెస్సీ సైతం జరుగుతున్నది చూసి షాకయ్యాడు. అర్జెంటీనా స్టార్ ప్లేయర్ మెస్సీని చూడటానికి 4,500 నుండి 10,000 రూపాయల వరకు చెల్లించి టిక్కెట్లు కొనుగోలు చేసిన అభిమానులు నిరాశతో బాటిల్స్ విసిరి సీట్లను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు తీశ్రంగా శ్రమించాల్సి వచ్చింది.

చేదు అనుభవం ఫుట్‌బాల్ ప్రపంచంలోని అత్యుత్తమ స్టార్‌కు కోల్‌కతాలో చేదు అనుభవం ఎదురైంది. సాల్ట్ లేక్ యువభారతి స్టేడియంలో జనాలను నియంత్రించడంలో పోలీసులు, నిర్వాహకులు విఫలమయ్యారు.దీంతో కేవలం 20 నిమిషాల్లోనే మెస్సీని మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు!కోపోద్రిక్తులైన ప్రజలు వాటర్ బాటిల్స్ విసిరారు. బ్యానర్లు, హోర్డింగ్‌లు చింపేశారు. సాల్ట్ లేక్ యువభారతి స్టేడియంలో తీవ్ర గందరగోళం నెలకొంది.కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో స్టార్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీని చూసేందుకు గుమిగూడిన అభిమానులు, ఊహించిన విధంగా అతన్ని చూసే అవకాశం లభించకపోవడంతో ఆగ్రహానికి గురయ్యారు. కోపంతో ఉన్న అభిమానులు స్టాండ్ల నుంచి సీసాలు, కుర్చీలను విసిరేయడం ప్రారంభించారు. పరిస్థితి తీవ్రమవడంతో, లియోనెల్ మెస్సీని గట్టి భద్రత మధ్య సాల్ట్ లేక్ స్టేడియం నుంచి బయటకు తీసుకెళ్లారు."మేము 12,000 రూపాయలకు టిక్కెట్లు కొన్నాం, కానీ అతని ముఖం కూడా చూడలేకపోయాము" అని ఒక మెస్సీ అభిమాని కోపంగా అన్నాడు, "మెస్సీ చుట్టూ రాజకీయ నాయకులు, నటులు ఉన్నారు. మమ్మల్ని ఎందుకు ఆహ్వానించారు? మేము 12,000 రూపాయలకు టిక్కెట్లు కొన్నాము, కానీ అతని ముఖం కూడా చూడలేకపోయాము."“ఇది దారుణం” అని మరొక అభిమాని అన్నాడు. “మెస్సీ కేవలం 10 నిమిషాలు వచ్చి వెళ్ళిపోయాడు. అతను ఒక్క కిక్ లేదా పెనాల్టీ కూడా తీసుకోలేదు.

మా డబ్బు, భావోద్వేగాలు, సమయం అన్నీ వ ృథా అయ్యాయి." సాధారణ ప్రజలను దూరంగా ఉంచగా, రాజకీయ నాయకులు, మంత్రులు మాత్రమే మెస్సీ చుట్టూ ఉన్నారని అభిమానులు ఆరోపిస్తున్నారు. తతాలీతంగా, స్టేడియంలో వేలాది మంది ప్రజలు అతన్ని సరిగ్గా చూడలేకపోయారు.షారుఖ్ ఖాన్ వస్తాడని నిర్వాహకులు హామీ ఇచ్చారని, కానీ అది కూడా నెరవేరలేదని కోపంగా ఉన్న అభిమానులు అన్నారు.

## ఇడ్లీ, దోశెలతో రాజకీయ చర్చలు

**హైదరాబాద్ పెన్ పవర్:**
సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)తో చేశారు. ఈ భేటీ రామేశ్వరం కేఫ్ మాధాపూర్ బ్రాంచ్ లో జరిగింది. దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి చెందిన ఈ కేఫ్‌లో ఇడ్లీ, దోసెసెలు తిన్నారని సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ సన్నిహిత భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటనలో భాగంగా శుక్రవారం కేటీఆర్ నంది నగర్ నివాసంలో బీఆర్‌ఎస్ నేతలు టి హరీష్ రావు, ఇతరులతో సమావేశమయ్యారు. శనివారం ఉదయం ఓ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలేష్ మధ్యాహ్నం లంచ్ కు రామేశ్వరం కేఫ్ కు వెళ్లారు. అక్కడ కేటీఆర్ తో కలిసి లంచ్ చేస్తూ పలు అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ భేటీలో దేశ రాజకీయ పరిస్థితులు, తెలంగాణ రాజకీయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. కేటీఆర్ టీమ్ నుంచి విడుదల చేసిన వీడియోలో ఇద్దరూ కలిసి టేబుల్ వద్ద కూర్చుని దోసెలు తింటూ కనిపిస్తున్నారు. ఈ భేటీ రెండు ప్రాంతీయ పార్టీల మధ్య సన్నిహిత సంబంధాలను మరోసారి హైలైట్ చేసింది. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్‌లో యాదవ సమాజం సమావేశంలో కూడా పాల్గొన్నారు. రామేశ్వరం కేఫ్, బెంగళూరు నుంచి విస్తరించిన ప్రముఖ చైన్, దక్షిణ భారతీయ బ్రేక్‌ఫాస్ట్ ఐటెమ్స్‌కు పేరొందింది. ఈ భోజన భేటీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కేటీఆర్ ఉదయం తాజ్ క ృష? హోటల్ లో సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో విజన్ ఇండియా సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా జరిగింది. మొదట సమావేశాన్ని బెంగళూరు లో నిర్వహించిన సమాజ్ వాది పార్టీ.. రెండో సమావేశాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేసింది. టెక్నాలజీతో పాటు వస్తున్న సవాళ్లు, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న అంశాలను ఈ సమావేశంలో చర్చించారు. అయితే ఆ తర్వాత లంచ్ మాత్రం తాజ్ క ృషా?లో చేయకుండా.. రామేశ్వరం కేఫ్ ను ఎంచుకున్నారు. అఖిలేష్ యాదవ్ కు దక్షిణాది వంటకాలంటే ఇష్టం. ఆయన బెంగళూరులోనే ఎక్కువ కాలం చదువుకున్నారు

## హైదరాబాద్ కు రాహుల్...

**హైదరాబాద్ పెన్ పవర్:**ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా ప్లేయర్ లియోనెల్ మెస్సి హైదరాబాద్ పర్యటన ఉత్కంఠ రేపింది. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్న మెస్సీ కోల్‌కతాలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఉద్రిక్తతలు తలెత్తడంతో సాల్ట్ లేక్ స్టేడియం నుంచి త్వరగా వెళ్లిపోయారు. ఉప్పల్ స్టేడియంలో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచులో లియోనెల్ మెస్సీ, లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ బరిలోకి దిగారు. వీరి ప్రత్యర్థి జట్టులో లోక్‌సభ ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బరిలోకి దిగుతారు. మెస్సీ భారత పర్యటనలో భాగంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ కు వచ్చారు. శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్ట్ నుంచి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నగరానికి చేరుకున్నారు. వీరు కాసేపట్లో ఉప్పల్ స్టేడియానికి చేరుకోనున్నారు. ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనున్న క్రమంలో కోల్‌కతాలో పరిస్థితిని ద ృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు.